


సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

కోటపల్లి, ఆగస్టు 11: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్ అన్నారు. మండలంలోని పారుపెల్లి గ్రామంలో ఆదివారం సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్థుల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం మహారాష్ట్రకు సరిహద్దుగా ఉండడం, గోదావరి నది ఉండడం, గ్రామానికి మూడు వైపులా ముఖద్వారా ఉండడంతో కొత్త వ్యక్తులు ఎవరు వచ్చినా సీసీ కెమెరాల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అసాంఘిక శక్తుల నుంచి గ్రామాన్ని రక్షించుకోవచ్చు తెలిపారు. కార్యక్రమంలో కోటపల్లి ఎస్ఐ రాజేందర్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

జ్వరాల పంజా

“ జిల్లాలో విష జ్వరాలు కుదిపేస్తున్నాయి. ముసురు వర్షాలతో వాతావరణంలో నెలకొన్న మార్పులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పిల్లలు, పెద్దలు జ్వరాలతో వణికిపోతున్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెద్ద సంఖ్యలో జ్వర బాధితులు చేరుతున్నారు.



మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులు

- జిల్లాలో పెరుగుతున్న సీజనల్ వ్యాధులు
- దగ్గు, జ్వరం, జలుబుతో సతమతం
- రోగులతో కిటకిటలాడుతున్న ఆస్పత్రులు
- భయపెడుతున్న డెంగీ, టైఫాయిడ్, డయేరియా

ఏసీసీ, ఆగస్టు 11: జిల్లాలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఇంటి పరిసరాలు, నాలాల్లో నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతుండడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో వైరల్ జ్వరాల బారిన పడుతున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో పాటు బెల్లంపల్లి, చెన్నూరు లోని ప్రభుత్వ ఆస్పత్రులు ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు జ్వరాలతో బాధపడుతూ వైద్యం కోసం వస్తున్నారు. ప్రభు త్వ, ప్రైవేటు, సింగరేణి ఆస్పత్రుల్లో వైద్యం పొందుతున్న వారి సంఖ్య గణనీయంగా ఉం టుంది. పిల్లలు, వృద్ధులు, యువకులు అనే తేడా లేకుండా అందరు వైరల్ జ్వరాలకు గురవుతున్నారు. వైరల్ ఫీవర్ ఆకస్మాత్తుగా సోకడంతో పాటు తీ వ్రత ఎక్కువగా ఉంటుంది. ఒక్కోసారి 102 డిగ్రీలు, ఆపైన జ్వరం, తల నొప్పి, ఒళ్లు నొప్పులు కొందరి లో వాంతులు, విరేచనాలు కూడా కనిపిస్తు న్నాయి. వర్షాకా లం సీజన్ ప్రారంభంలోనే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు జ్వరం సర్వేలు నిర్వహించి ప్రజ లను అప్రమత్తం చేశారు. సాధారణంగా వైరల్ జ్వరం వ స్తే 3 నుంచి 7 రోజుల వరకు రోగిని జ్వరం పీడిస్తుంది.

40 రోజుల్లో..

జిల్లాలో జూలై, ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 25 డెంగీ పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు అధికారులు తెలిపారు. ప్రతి రోజు ప్రభుత్వ ఆస్పత్రుల్లో 25 వరకు జ్వరం కేసులు వస్తున్నాయి. ఆస్పత్రుల్లో చేరిన రోగులకు ఎలీసా పరీక్ష నిర్వహించి రోగ నిర్ధారణ చేస్తున్నారు. కచ్చితమైన నిర్ధారణ కోసం రక్తం, మూత్రం శాంపిళ్లను జిల్లా కేంద్రం లోని డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పంపిస్తున్నారు. వాటి ఫలితాలు అందడానికి గరిష్ఠంగా 24 గంటల సమ యం పడుతుంది. డెంగీ బారిన పడిన వారు రక్త కణాలు తగ్గడం వల్ల కొందరికి ఒక్కోసారి ప్రాణాపాయ స్థితి కూడా ఏర్పడు తుంది. వర్షాకాలం కావడంతో హైపటైటీస్ (కామెర్లు) వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగానే ఉంటుంది. కలుషిత మైన నీరు, ఆహారం తీసుకోవడం వల్ల ఈ వ్యాధి వ్యాపి స్తుందని వైద్యాధికారులు చెబుతున్నారు.

● కురుస్తున్న వర్షాలు..

జిల్లా వ్యాప్తంగా ముసురు వర్షం కురుస్తోంది. దోమల ఉధృతి పెరిగింది. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతు న్నాయి. వాతావరణ మార్పులతో పెద్ద సంఖ్యలో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. జలుబు, ముక్కు నుంచి నీరు కారడం, దగ్గు, జ్వరం వంటివి వేధిస్తున్నాయి. పట్టణాల్లో డ్రైనేజీలు శుభ్రపరుచక పోవడంతోనే దోమలు పెరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లోనైతే డ్రైనేజీల నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగునీరు నిలిచి పోతున్నది. దీంతో దోమలు విపరీతంగా పెరిగిపో తున్నా యి. ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అధికా రులు చెబుతున్నా దీనిపై స్పందన అంతంత మాత్రంగానే ఉం దని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహా రాష్ట్ర లో జికా వైరస్ కేసులు నమోదైనందున జిల్లా వాసులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నా రు. కాగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు కావాల్సిన మందులు మూడు నెలలకు సరిపడా నిల్వ ఉన్నట్లు వైద్యశాఖ అధికారులు తెలిపారు.

● ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలంలో జలుబు, దగ్గు, జ్వరాలు ప్రబలుతున్నం దున ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని వైద్యులు చెబుతు న్నారు. జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఇళ్లల్లో దోమ తెరలు ఉపయోగించాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఆహార పదార్థాలపై ఈగలు, కీటకాలు వాల కుండా మూతలు ఉంచాలి. బయటి ఆహారం తినకపోవ డమే మం చిది. ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయాలి. భోజనం చేసేముందు చేతులు కడుక్కోవాలి. మాస్కులు ధరించాలి.



మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

జ్వరం, అలసటతో ఇబ్బంది..

- చింతం కుమార్, పెర్కపల్లి, బెల్లంపల్లి మండలం



రెండు రోజులుగా జ్వరం, అలసటతో ఇబ్బంది పడు తున్న. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే వైద్యులు మంచిర్యాలకు వెళ్లాలని సూచించారు. శనివారం మంచి ర్యాల ఆసుపత్రిలో చేరాను. జ్వరం, అలసటగా ఉంది. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తున్నారు.

నాలుగు రోజులుగా ఆస్పత్రిలో..

- జహీరాబేగం, సంజీవయ్య కాలనీ, మంచిర్యాల



నాలుగు రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాను. జ్వరం , తీవ్రమైన ఒళ్లు నొప్పులు ఉన్నాయి. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు , ఇంజక్షన్‌లు ఇస్తున్నప్పటికీ ఇంకా నయం కావడం లేదు.

మందులు అందుబాటులో ఉంచాం..

- హరీశ్‌రాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు మూడు నెలలకు సరిపోయేలా మందులు అందుబాటులో ఉంచాం. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి , బెల్లంపల్లి, చెన్నూరులోని ఆసుపత్రులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పీహె చ్‌సీలు, యూపీహెచ్‌సీలలో జ్వరం , డెంగ్యూ తదితర వైర ల్ ఫీవర్ల బారిన పడి చికిత్స పొందుతున్న రోగులకు వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి సరైన వైద్యం అందిస్తున్నాం. జులై నుంచి ఇప్పటి వరకు 25 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైనప్పటికీ వారందరికి సరైన వైద్యం అందించడంతో డెంగ్యూ బారి నుంచి బయటపడి పూర్తిగా కోలుకున్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ రవీందర్‌నాయక్



వైద్యులతో మాట్లాడుతున్న డైరెక్టర్ రవీందర్‌నాయక్

నస్పూర్, ఆగస్టు 11: వాతావరణ మార్పులతో వ్యాధులు వ్యాప్తి చెందుతున్నందున వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్ అన్నారు. నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, డాక్టర్ సీతారామరాజు, జిల్లా వైద్యులు డాక్టర్ అనిత, డాక్టర్ ఫయాజ్‌లతో కలిసి నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆస్పత్రి లో ప్రజలకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, రోగుల వివరాలను స్థానిక వైద్యులను అడిగి తెలుసుకున్నారు.వార్డులను తనిఖీ చేశారు. అనంతరం వైద్యులతో వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రవీందర్‌నాయక్ మాట్లాడుతూ వ్యాధుల ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాల న్నారు. మున్సిపల్, పంచాయితీ రాజ్, ఐసిడీఎస్, ఇతర శాఖలతో సత్సంబంధాలు కలిగి ఉండి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. కచ్చితంగా సమయపాలన పాటిస్తూ ప్రజల ఆరోగ్య సమస్యలను ఎప్పటిక ప్పుడు తెలుసుకొని సేవలందించాలన్నారు. . సమస్యలు ఉంటే జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చుకోవాలని డైరెక్టర్ రవీందర్‌నాయక్ సూచించారు. కార్యక్రమాల్లో వైద్యులు సుచరిత, ప్రతాప్, మానస, జిల్లా వైద్యాధికారి కార్యాలయ సూపరింటెండెంట్ విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డీపీఎంవో ప్రశాంతి, స్థానిక మెడికల్ ఆఫీసర్ సమత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: పట్టణంలోని దీపక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో ప్రభుత్వ వైద్యశాలలో రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్ తనిఖీ నిర్వహించారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అనిత, సీతారాం, ఫయాజ్, మెడికల్ ఆఫీసర్ మానస, శివప్రతాప్‌రెడ్డి, డీపీవో ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ తీర్పు హర్షణీయం



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మందమర్రిటౌన్, ఆగస్టు 11: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పునివ్వడం హర్షణీ యమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య అన్నారు. మందమర్రిలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ అదినేత మందకృష్ణ నేపథ్యం లో 30 ఏళ్ల పోరా టం ఇన్నాళ్లకు ఫలించిందన్నారు. ఇటీవల ప్రధాని మోదీకి విషయాన్ని వివరించి వర్గీకరణ సాధ్యమయ్యేలా చేసిన ఘనత మందకృష్ణదేనని తెలిపారు. ఢిల్లీ నుంచి మంగళవారం హైదరాబాద్‌కు మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకడానికి చెన్నూరు, మందమర్రి నుంచి పెద్ద సంఖ్యలో మాదిగ, ఉపకులాల వారు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. సమావేశంలో పట్టణాధ్యక్షుడు జీడి సారంగం, నాయకులు శివకుమార్, రాజ్ కుమార్, శంకర్, రవి, శ్రీనివాస్, కిశోర్, రాంకుమార్, విష్ణు, లక్కీబాబు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి(తాండూర్): ఢిల్లీ నుంచి మంగళవారం హైదరాబాద్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు చలో శంషాబాద్‌కు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు చెన్నూరి సమ్మయ్య కోరారు. తాండూర్‌లో ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాట ఫలితంగా ఏబీసీడీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునివ్వడం ఆనందంగా ఉందన్నారు. మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేం దుకు అధిక సంఖ్యలో మాదిగ ఉపకులాలు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

జైపూర్, ఆగస్టు 11 : ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జైపూర్ ఎస్ఐ శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహన పత్రాలు లేకుండా నడిపిన ముగ్గురు మైనర్ల ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

దండేపల్లి, ఆగస్టు11: ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో 2024-25 విద్య సంవత్సరానికి గానూ ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని దండేపల్లి ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ బీసగోని శంకర్‌గౌడ్, సహాయ కో ఆర్డినేటర్ సంగర్స్ రాజేశ్వర్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు పొందే అభ్యాసకులు నిజ ధ్రువీకరణపత్రంతో స్థాక ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

గూడెంలో భక్తుల సందడి



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

దండేపల్లి, ఆగస్టు 11: మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులతో శ్రావణ మాస సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినంకావడంతో ఆలయంలో భ క్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. కొందరు భక్తులు కుటుంబ సమేతంగా స్వా మివారి వ్రతాలను ఆచరించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 11: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జిల్లా కేంద్రం లో జరిగిన సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో 61 మంది కౌన్సిల్ సభ్యులు, 15 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని చెప్పారు. వీరంతా రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలందరు విశ్వాసంతో గెలిపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలన్నారు. వెంటనే ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందజేయాని కోరారు. ప్రజా సమస్యలను విస్మరిస్తే పోరాటాలు చేస్తామని తెలిపారు. సీపీఐ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్‌అలీఖాన్, రేగుంట చంద్రశేఖర్, కారుకూరి నగేష్, లింగం రవి, దేవి పోచన్న, శంకరయ్య, మ హేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలి

- పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మణిరామ్‌సింగ్

నెన్నెల, ఆగస్టు 11: తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మణిరామ్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జిల్లా, మండల, నూతన కమిటీలను ఎన్నుకుంటున్నామన్నారు. టీడీపీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ఇప్పటికీ పార్టీ గ్రామాల్లో అభిమానులు ఉన్నారని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నూతన కమిటీలు కృషి చేయాలని సూచించారు. ఠాకూర్ గణేష్ సింగ్, లింగంపల్లి రాజు, బోయ శంకర్, అబ్బార్ల సాయి, శనిగారపు లింగయ్యలను అడ్‌హక్ కమిటీగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గద్దల నారాయణ, జిల్లా కార్యదర్శి జీవరత్నం, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మల్లయ్య తదతరులు పాల్గొన్నారు.

ఆలిండియా అంబేద్కర్ గ్రామ కమిటీ

కోటపల్లి, ఆగస్టు 11: ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం శెట్‌పల్లి గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా కన్వీనర్ రాజలింగు , ఉపాధ్యక్షులు ఆసంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ అధ్యక్షుడిగా మాదరి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా రాహుల్, ఉపాధ్యక్షులుగా రాజయ్య, ప్రశాంత్, శ్రీనివాస్, లచ్చన్న, కోశాధికారిగా వికాస్, సలహాదారులుగా శంకర్, గౌరవాధ్యక్షులుగా పుప్పాల సుధాకర్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

చెన్నూరు, ఆగస్టు 11: చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలతో పోస్టులు పెట్టిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన గోగుల రవీందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం పట్టణ సీఐ రవీందర్‌కు ఫిర్యాదు అందజేశారు. ఎమ్మెల్యే ప్రతిష్టను దెబ్బతీసేలా పోస్టులు పెట్టిన నాయకుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు

చెన్నూరు, ఆగస్టు 11: హైద్రాబాద్‌లోని గచ్చిబౌళి ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో చెన్నూరు శార్వాణీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పోటీల్లో రాణించి ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారని కరాటే మాస్టర్ రామగిరి స్వామి తెలిపారు. దివ్య శ్రీ ప్రథమ, జనావి ద్వితీయ, 10 సంవత్సరాల విభాగంలో సనతని ద్వితీయ, జయదీప్‌రెడ్డి తృతీయ స్థానాల్లో నిలిచారన్నారు. విజేతలను కరెస్పాండెంట్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



మాట్లాడుతున్న బండి సదానందం యాదవ్

హామీల అమలుకు ఎమ్మెల్యే చర్యలు

మందమర్రిటౌన్, ఆగస్టు 11: మందమర్రి మున్సిపాలిటీలో సార్వత్రిక ఎన్నికల సమ యంలో ప్రజలకు హామీలు అమలు చేసేందుకు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి చర్యలు తీసుకుంటు న్నారని కాంగ్రెస్ నాయకుడు, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ అన్నారు. స్థానికంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఇందుగార్డెన్ వద్ద నీరు చేరి రోడ్డంతా బురదమంగా మారి ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే తాత్కాలికంగా రోడ్డు వేయించారని చెప్పారు. ఇటీవల ప్రజలు సమస్యలు విన్నవించగా వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పారన్నారు. వర్షం నీరు వెళ్లడానికి త్వరలోనే డ్రైనేజీలు నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. ఆయన వెంట నాయకులు పెద్ది రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మందమర్రిరూరల్, ఆగస్టు 11: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు డీవీ దీక్షితులు, అక్కల రమేశ్ అన్నారు. మామిడిగట్టులో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి పేద మహిళకు రూ. 2500 అందజేస్తామని చెప్పి విస్మరించిందన్నారు. వెంటనే ప్రతి పేద మహిళకు రూ. 2,500 అందించాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం బీజేపీ పోరాటాలు చేస్తుందని తెలిపారు. సమావేశంలో నాయకులు మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్, మధు, ప్రవీణ్‌కుమార్, రవి, ప్రశాంత్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

రేపు వైద్య శిబిరం

భీమారం, ఆగస్టు 11: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని లయన్స్‌క్లబ్ మెంబర్, క్యాంపు నిర్వహకులు ఉస్కమల్ల పున్నంచంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో కంటికి సంబంధించిన సమస్యలతో ఇతర సమస్యలు ఉన్న వారు హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆధార్‌కార్డు, రేషన్ కార్డులు వెంట తీసుకురావాలని సూచించారు.

స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

చెన్నూరు, ఆగస్టు 11: హిందూ సేవక్‌సమాజ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనగిల్డా అన్నారు. పట్టణంలోని బస్టాండ్ పక్కన హిందూ సేవక్‌స మాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్లినికల్ ల్యాబ్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు అందుబాటు ధరలో పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గుండా సుధాకర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, బీజేపీ నాయకుడు దుర్గం అశోక్, నారాయణరెడ్డి, విశ్వ హిందూ పరిషత్ చెన్నూరు అధ్యక్షుడు నడిపెల్లి లక్ష్మణ్‌రావు, సామాజిక వేత్తరాజబాబు, హిందూ సేవక్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడకు పోటెత్తిన భక్తులు

● బ్రేక్ దర్శనం టికెట్స్ కోసం డిమాండ్

● కోడె మొక్కుకు మూడు గంటల సమయం

వేములవాడ కల్చరల్, ఆగస్టు 11: రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రావణం మాసం ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాలనుంచి పెద్దసంఖ్యలో రాజన్న ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ఆలయ కల్యాణ మండపంలో తలనీలాలు సమర్పించిన భక్తులు, ధర్మగుండంలో పవిత్రస్నానాలను ఆచరించారు. ఉదయం 10.15 గంటలకు బ్రేక్ దర్శనం అమలు కావడంతో టికెట్స్‌కు కోసం భక్తులు బారులుతీరారు. గంటల సమయంలో సుమారుగా 450 టికెట్స్ ఇచ్చారు. కోడెమొక్కు క్యూలైన్‌లో భక్తులు సుమారుగా మూడు గంటల పాటు నిరీక్షించారు. ఆయా క్యూలైన్‌ల ద్వారా భక్తులు ఆలయంలోకి ప్రవేశించి రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. రాజన్న ఆలయానికి ఆదివారం 30 వేల మంది భక్తులు వచ్చినట్టు అధికారులు అంచనా వేశారు.

రాజీవ్‌నగర్‌లో వైద్య శిబిరం

వాంకిడి, ఆగస్టు 11: మండలంలోని బాంబార గ్రామ పంచాయతీలోని రాజీవ్‌నగర్ గ్రామంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో రవిదాస్, సిబ్బంది రియాజ్, గోదావరి, చంద్రశేఖర్, సాలక్క తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దుకాణాల్లో పంద్రాగస్టు సందడి



సిర్పూర్(టి)లోని ఓ దుకాణంలో త్రివర్ణ పతాక వస్తువులు

సిర్పూర్(టి), ఆగస్టు 11: మండలకేంద్రంలో పంద్రాగస్టుకు ఉపయోగించే వస్తుసామగ్రితో కూడిన దుకాణాలు వెలిశాయి. పలు దుకాణాల వారు జెండాలు, ఇతర సామగ్రిని పట్టణ ప్రాంతాల నుంచి తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. ముఖ్యంగాచిన్నపిల్లలను ఆకర్షించేందుకు బ్యాడ్జీలు, బ్యాండ్‌లు, గాజులు, రిబ్బన్‌లు, జెండాలు విక్రయిస్తున్నారు.


నజ్రూల్‌నగర్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న బెంగాలీ సోదరులు

కాగజ్‌నగర్, ఆగస్టు 11: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా నజ్రూల్‌నగర్‌లో బెంగాళీలు ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీ నజ్రూల్‌నగర్‌లోని పలు వీధుల గుండా సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన ఆందోళనలు పక్కదారి పట్టించి హిందువులను లక్ష్యంగా చేసుకొని బంగ్లాదేశ్‌లో దాడులు చేస్తున్నట్టు వివరించారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బెంగాళీలు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.















నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్

- మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి



మాట్లాడుతున్న మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి

కాసిపేట, ఆగస్టు 11: నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని మందమ ర్రి సీఐ శశిధర్‌రెడ్డి అన్నారు. దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లంబాడిండా(డీ)లో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి అమ్మినా, రవాణా చేసినా, సేవించిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు సైబర్ నేరా లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 35 బైకులను, నాలుగు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారు చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

యువత కరాటే నేర్చుకోవాలి

మందమర్రిటౌన్, ఆగస్టు 11: యువత కరాటే నేర్చుకోవాలని సీఐ శశిధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం బీఎంఆర్ కరాటే మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను సీఐ ప్రారంభించారు. . క్రీడలతోనే ప్రతి ఒక్కరిలో క్రమ శిక్షణ, ఆరోగ్య, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు.. ఈ పోటీలకు 15 జిల్లాల నుంచి 500 మంది క్రీడాకారులు హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం క్రీడాకారులు హోరా హోరీగా తలపడ్డారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, క్యాతనపల్లి కౌన్సిలర్ పోలంపల్లి సత్యనారాయణ, లక్ష్మీగార్డెన్ ప్రొప్రైయిటర్ రఘు, కిరణ్, కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్‌రెడ్డి, శంకర్, రాయలింగు, భాస్కర్, ఆదిలాబాద్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు రామాంచ తిరుపతి, సెక్రటరీ నాగలక్ష్మీ, కోశాధికారి శ్రీనివాస్,చైర్మన్ వెంకటేష్, మోహన్, భూమయ్య, హరికృష్ణ, బీఎంఆర్ కరాటే ఫౌండర్ బండారి సంతోష్, ప్రచార కార్యదర్శి వినయ్, అభిలాష్, వెంకటేష్ పాల్గొన్నారు.

పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలి



జెండా ఎగురవేస్తున్న ఆదివాసీ నాయకులు

వేమనపల్లి, ఆగస్టు 11: మండలంలో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వం హక్కు పత్రాలు ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకురాలు మర్మల మల్లేశ్వరి డిమాండ్ చేశారు. ఆదివాసీ వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని బుయ్యారం గ్రామంలో ఆదివాసీ జెండాను ఎగురవేశారు. ఆమె మాట్లాడుతూ సాగుదారులపై అటవీ శాఖ అధికారులు అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, నాగమల్లు, జయ, గ్రామస్తులు సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే పశువులు

● వాహనదారులకు తప్పని ఇబ్బందులు



రోడ్డుపై ఉన్న పశువులు

వాంకిడి, ఆగస్టు 11: మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై నిత్యం పశువులు నిలిచి ఉండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు మండలకేంద్రంలోని చికిలివాగు వంతెన తోపాటు అండర్‌పాస్, సర్వీస్‌రోడ్డు మధ్యలో పశువుల మంద నిలిచి ఉండడంతో రాకపోకలకు తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నా యని వాహనదారులు పేర్కొంటున్నారు. రోడ్డుపై పశువులు ఉన్నపుడు వాటిని తప్పించే క్రమంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళనకు గురవుతు న్నారు. నాలుగు వరుసల జాతీయ రహదారి కావడంతో వాహనాలు వేగంగా వస్తుంటాయి. ఈక్రమంలో పశువులను తప్పించబోయి ఎదురుగా వస్తున్న వాహనాలకు తలిగి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు ఆందోళనకు గురతున్నారు. రోడ్డుపై వదిలివేసిన పశువులకు ప్రమాదవశాత్తు ఏదైనా వాహనం తగిలి ప్రమాదం జరిగితే తక్షణమే ఈ పశువు నాది నష్టపరిహారం ఇవ్వాలని రోడ్డుపై ఆందోళన చేసే సంరక్షకులు ప్రతిరోజు రోడ్డుపై పశువులను వదిలివేయడం ఎంతవరకు సమంజసమని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపై ఉన్న పశువులను బంజరుదొడ్డి వేసి వాటి యజమానులపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

● పశువులు రోడ్డుపై రాకుండా చర్యలు తీసుకోవాలి
- అశోక్ మహోల్కార్, వాంకిడి

పశువులు రోడ్డుపై సంచరిస్తుండడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు మధ్యలో పశువులు ఉండడంవల్ల వాటిని తప్పించే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. రోడ్డుపై సంచరిస్తున్న పశువులను బంజరుదొడ్డిలో వేసి యజమానులకు జరిమానాలు విధించాలి. రోడ్డుపై పశువుల సంచరించకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రమాదాల బారిన పడకుండా చూడాలి.

గుండాయిపేటలో జ్వరంతో మరోవ్యక్తి మృతి

● 24గంటల్లోపే గ్రామంలో ఇద్దరు చనిపోవడంతో భయాందోళనలు



కాళిదాస్ (ఫైల్)

కౌటాల, ఆగస్టు 11: మండలంలోని గుండాయిపేట గ్రామంలో ఆదివారం గ్రామానికిచెందిన బోయిరే కాళిదాస్ (32) జ్వరంతో మృతిచెందాడు. కాళిదాస్ కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా స్థానికంగా చికిత్స పొందుతున్నాడు. జ్వరం తగ్గకపోవడంతో కాగజ్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాడు. చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. శనివారం రాత్రి ఇదేగ్రామానికి చెందిన జాడి కిశోర్ కూతురు పూజ మృతిచెందగా కేవలం ఒక్కరోజు వ్యవధిలోనే ఇద్దరు మృతిచెందడం మరికొంతమంది జ్వరంతో బాధపడుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. జ్వరం రావడం, కాళ్లు, కీళ్లనొప్పులతో ఇబ్బందులు పడుతున్నారు.

డీఎంహెచ్‌వో పరిశీలన..

గుండాయిపేట గ్రామంలో ఒక్కరోజు వ్యవధిలోనే జ్వరంతో ఇద్దరు మృతి చెందడంతో డీఎంహెచ్‌వో తుకారాంభట్ ఆదివారం రాత్రి గ్రామాన్ని పరిశీలించారు. ఇద్దరు మృతి చెందడంతో వారిమరణాలకుగల కారణాలపై విచారణ చేపట్టారు. గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి సరైన చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం నాయక్, వైద్యఅధికారి కృష్ణప్రసాద్, సిబ్బంది ఉన్నారు.



గ్రామంలో విచారణ జరుపుతున్న డీఎంహెచ్‌వో తుకారాం భట్

చింతలమానేపల్లి ఎస్సైగా నరేష్

చింతలమానేపల్లి, ఆగస్టు 11: మండల ఎస్సైగా నరేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్నాళ్లు ఇక్కడ పనిచేసిన ఎస్సై నరేష్ రామగుండం వీఆర్‌కు బదిలీ కాగా ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో విధులు నిర్వ హిస్తున్న నరేష్ మండలానికి ఎస్సైగా బదిలీపై వచ్చారు. మండలంలో శాంతిభద్రతల కోసం కృషి చేస్తానని అన్నారు.

పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టివేత

సిర్పూరు(టి), ఆగస్టు 11: మహారాష్ట్ర నుంచి కౌటాలకు బొలేరోవాహనంలో 12పశువులను అక్రమంగా తరలిస్తుండగా ఆదివారం పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు ఏఎస్సై రాములు తెలిపారు. 12 పశువులను గోశాలకు తరలించినట్టు తెలిపారు. వాహనం సీజ్‌చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు వివరించారు.

గుడుంబా విక్రయాలు మానండి



మాట్లాడుతున్న మహిళా సంఘం అధ్యక్షురాలు

సిర్పూర్(యు), ఆగస్టు 11: గ్రామాల్లో గుడుంబా తయారు చేయడం మానాలని మహగాం వీవో సంఘం అధ్యక్షురాలు చంద్రబాగ అన్నారు. మండలంలోని మహగాంలోని సేవదాస్‌నగర్‌లో మహిళా సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని నెలలుగా సేవదాస్ నగర్‌లో గుడంబా కాస్తున్నారన్నారు. దీంతో యువకులు మద్యం తాగి చెడిపోతున్నారని అన్నారు. ఆదివాసీల దైవం సూరోజీ బాబా,సంత్ మేస్రం జంగుబాయి లాంటి గురువులు స్థాపించిన మహగాం సేవదాస్‌నగర్ లాంటి గ్రామంలో ఎప్పటి నుంచో మద్యం నిషేదించడిందన్నారు. గ్రామంలో ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో నడవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అలాంటి గ్రామంలో గుడంబా తయారు చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటినుంచి గుడంబా కాయడం మానేయాలని లేనిపక్షంలో గుడంబా స్థావరాలపై మహిళా సంఘం ఆధ్వర్యంలో దాడులు చేస్తామన్నారు. కార్యక్రమంలో వీవో కార్యదర్శి మంజుల, గ్రామపటేల్ ధన్‌శాలు, మహిళలు పాల్గొన్నారు.

శివబోడి ఉత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న ఆదివాసీలు

కెరమెరి, ఆగస్టు 11: ప్రతియేటా గిరిజనులు జరుపుకునే శివబోడి ఉత్సవాలను ఆదివారం ధనోర గ్రామానికి చెందిన ఆదివాసీలు తమ గ్రామపొలిమేరల్లో శివబోడి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లికి ప్రత్యేకంగా పిండిపదార్థాలతో చేసిన పదార్థాలను నైవేద్యంగా పెట్టారు. అలాగే గ్రామపొలిమేరల్లో తమ ఆరాధ్య దేవతలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రావణమాసం తొలివారంలో ప్రతియేటా శివబోడి ఉత్సవాలను చేయడం ఈ ప్రాంతంలో ఆనవాయితీ. కార్యక్రమంలో రాజు, భీంరావు, వినోద్, రామారావు, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణంలో ప్రమాదం

సెంట్రింగ్ కార్మికుడి మృతి

కోల్‌సిటీ, ఆగస్టు 11: గోదావరిఖని ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఎమర్జెన్సీ యూనిట్ భవన నిర్మాణంలో శనివారం రాత్రి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సిర్పూర్ కాగజ్‌నగర్‌కు చెందిన సెంట్రింగ్ కార్మికుడు వాగడి గణేష్(26) మృతిచెందాడు. శనివారం రాత్రి సెంట్రింగ్ పనిచేసి భోజనం తరువాత సెంట్రింగ్ జరిగిన చోటే తోటికార్మికులతో కలిసి పడుకున్నాడు. పైన దోమలు ఉన్నాయంటూ మిగతా కార్మికులు కిందకు దిగారు. కానీ గణేష్ అక్కడే పడుకున్నాడు. ఆదివారం జామున వర్షం పడుతుండంతో కిందకు దిగే క్రమంలో జారి లిఫ్ట్ కోసం తవ్విన గొయ్యిలో పడిపోయాడు. అందులో నీరు ఉండడంతో ఊపిరి ఆడక మృతిచెందాడు. కాగా మృతుడి కుటుంబానికి కాంట్రాక్టర్ రూ.6.5లక్షల నష్టపరిహారం చెల్లించినట్టు తెలుస్తోంది. గణేష్ సోదరుడు చందు ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సిర్పూర్(టి)లో విషాదచాయలు..

సిర్పూర్(టి), ఆగస్టు 11: మండల కేంద్రంలోని బెస్తవాడకు చెందిన సెంట్రింగ్ కార్మికుడు వగాడే గణేష్(25) ఆదివారం ఉదయం గోదావరి ఖనిలో పనిచేస్తూ కిందపడి మృతిచెందడంతో విషాదచాయలు అలుముకు న్నాయి. కాగా సెంట్రింగ్ పనుల కోసం తీసుకువెళ్లిన కాంట్రాక్టర్ మృతదేహాన్ని సాయంత్రం స్వగ్రామానికి తీసుకువచ్చాడు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందేలా కృషిచేయాలని బాధితకుటుంబీకులు కోరుతున్నారు.

పశువైద్యంపై పట్టింపేది?

● ఆసుపత్రిలో పోస్టులు ఖాళీ ● శిథిలావస్థలో భవనం
● అరకొర వసతులతో కొనసాగింపు



శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనం



ఎంపీడీవో కార్యాలయ సమీపంలో తాత్కాలికంగా కొనసాగుతున్న పశువైద్యశాల

కెరమెరి, ఆగస్టు 11: మండలంలో పాడి రైతులు పశువైద్యశాలలో వైద్యుడు లేక ఇబ్బందులు పడుతున్నారు. 2018నుంచి మండలంలో పశువుల డాక్టర్ పోస్టు ఖాళీగా దర్శనమిస్తోంది. పశువుల ఆసుపత్రి కూలిపోయే దశకు చేరడంతో ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న భవనాన్ని అధికారులు తాత్కాలికంగా పశువుల ఆసుపత్రికి కేటాయించారు. ప్రస్తుతం ఆసుపత్రికి సంబంధించిన మెటీరియల్ నూతన భవనంలోకి తరలించినప్పటికీ పాతఆసుపత్రి భవనంలోనే పశువులకు స్థానిక గోపాలమిత్రలు వైద్యం చేస్తున్నారు. మండలవ్యాప్తంగా 31 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్క కెరమెరి మండలంలోనే పశువుల వైద్యశాల ఉంది. ప్రస్తుతం ఉన్న పశువుల సంఖ్య పరంగా చూస్తే మరోవైద్యశాల, మరో రెండు సబ్‌సెంటర్‌లు మండలంలో ఉండాలి. మండలం విశాలంగా ఉండడంతో కెరమెరికి పశువులను తీసుకొచ్చి చికిత్స చేయించడం పాడిరైతులకు కష్టంగా మారింది. పశు వైద్యశాఖ అధికారులు గోయగాం, అనార్‌పల్లి తదితర గ్రామాల్లో పశువుల వైద్యానికి సబ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని పాడిరైతులు కోరుతున్నారు.

సిబ్బంది కొరత..

పశువుల ఆసుపత్రిలో ఆరు సంవత్సరాల నుంచి డాక్టర్‌పోస్టు ఖాళీగా ఉంది. కొన్నేళ్లుగా పనిచేస్తున్న వెంటర్నరీ అసిస్టెంట్ ఇటీవల జరిగిన బదిలీల్లో మంచిర్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో ఆసిఫాబాద్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆమెను డిప్యూటేషన్‌పై మండలఆసుపత్రికి కేటాయించారు. ప్రస్తుతం గోపాలమిత్ర, అటెండర్ మాత్రమే పశువులకు వైద్యం చేస్తున్నారు.

● గోయగాంలో సబ్‌సెంటర్ ఏర్పాటు చేయాలి..
- బోయని శ్రీకాంత్‌యాదవ్, గోయగాం, పాడిరైతు



మండలంలో ఒకే పశువైద్యశాల ఉండడంతో పల్లెల్లో పశువుల వైద్యానికి ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయి స్తున్నాం. గోయగాంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. మా గ్రామంలో పశుసంపద ఎక్కువగా ఉంది.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 11: ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్ గ్రామ బస్టాండు సమీపంలోని కామారెడ్డి-సిరిసిల్ల ప్రధానరహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో కోనరావుపేట మండలం మర్తన్నపేటకు చెందిన వృద్ధుడు సూర బుచ్చయ్య(65) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల కథనం మేరకు.. కోనరావుపేట మండలం మర్తన్నపేటలోని బుచ్చయ్య తన వాహనంపై సిరిసిల్ల నుంచి ఎల్లారెడ్డిపేట వైపునకు వస్తున్నాడు. హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన నాంపల్లి నర్సింలు గ్రామ శివారులోని ఓ టీ స్టాల్ వద్ద టీ తాగి తన వాహనంపై ఎదురుగా వెళుతున్నాడు. ఒక్కసారిగా వాహనాన్ని తన ఇంటి వైపునకు మళ్లించడంతో అటు వైపు నుంచి వస్తున్న బుచ్చయ్య వాహనం ఢీకొట్టింది. తీవ్రగాయాల పాలైన సూర బుచ్చయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఎల్లవ్వ, నలుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

'హిందువులపై దాడులను అరికట్టాలి'

దండేపల్లి, ఆగస్టు 11: బంగ్లాదేశ్ రాష్ట్రంలో హిందులపై కొనసాగుతున్న దాడులకు నిరసన గా మండల కేంద్రంలో ఆదివారం హిందువులు, పార్టీల అతీతకంగా స్థానిక రామాలయం నుంచి దండేపల్లి బస్టాండ్ చత్రపతి శివాజీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. పలువురు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. అక్కడి ప్రభుత్వానికి ఎదురు తిరిగిన ప్రజల్లో, కొందరు కావాలనే మన హిందువులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అక్కడి హిందువుల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు, హిందువులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

కోల్‌సిటీ, ఆగస్టు 11: గోదావరిఖని గంగానగర్ వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవాదత్ నాయక్(28), సత్యేంద్రనాయక్(19) అనే వ్యక్తులు మృతి చెందారు. వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉత్తరప్రదేశ్ హలీగడ్‌కు చెందిన వీరు మంచిర్యాలలోని ఓ షాపింగ్ మాల్ ఎదుట మెహందీ వేస్తూ జీవిస్తున్నారు. కోల్‌బెల్ట్‌లోని పెళ్లిళ్లకు, ఇతర వేడుకలకు మెహందీ వేస్తారు. శనివారం రాత్రి యైటింక్లయిన్‌కాలనీలోని ఒక వివాహ వేడుకలకు మెహందీ వేసి తిరిగి మోటార్ సైకిల్‌పై మంచిర్యాలకు వెళుతుండగా గంగానగర్ వద్ద రాజీవ్ రహదారిపై కంటైనర్ అతివేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. వాహనాన్ని బసంత్‌నగర్ టోల్‌గేట్ సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

'వర్గీకరణపై సుప్రీం తీర్పు సరికాదు'

ఏసీసీ, ఆగస్టు 11: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు సరికాదని మాలమహానాడు ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దఆదివారం జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తితో కలిసి వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్‌లను 30 శాతం పెంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్‌లకు క్రిమీలేయర్ అమలు చేయడం ద్వారా దెబ్బతినాలని బీజేపీ కుట్ర పన్నుతుందని ఆరోపించారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటకృష్ణ



చెన్నూరులో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

బెల్లంపల్లి, ఆగస్టు 11: స్వాతంత్ర్య పోరాటానికి పాటుపడ్డ మహనీయుల త్యాగాలను స్మరించుకుందామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటకృష్ణ అన్నారు. బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ నాయకులు ఆదివారం హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికి తెలియడానికి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆకుల శంకర్, మద్దెర్ల శ్రీనివాస్, దార కళ్యాణి, ఏముర్ల ప్రదీప్, కల్లెపల్లి నవీన్, ఎరుకల నర్సింగ్, శ్రావణ్, శ్రీనివాస్, అనిల్, శ్రీనివాస్, స్వర్ణ, అరవింద్, రాము, శ్రావణ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: పట్టణంలోని మహనీయుల విగ్రహాలను బీజేపీ నాయకులు శుద్ధి చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు జాడి తిరుపతి, ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, నాయకులు, బత్తుల సమ్మయ్య, వెంకటనర్సయ్య, శ్రీనివాస్, శివకృష్ణ, శ్రీపాల్, రాజబాపు, రాజు, వెంకటేష్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఏఎస్సైకి సన్మానం

రామకృష్ణాపూర్, ఆగస్టు 11: రామకృష్ణాపూర్ పట్టణంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ఏఎస్సై నూనె శ్రీనివాస్ పదోన్నది పొంది బదిలీపై వెళ్తుండగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ నూనె శ్రీనివాస్ కానిస్టేబుల్‌గా, హెడ్ కానిస్టేబుల్‌గా, ఏఎస్సైగా 18సంవత్సరాల పాటు రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్‌స్టేషన్లో వివిధ హోదాలలో పని చేశారని చెప్పారు. రామకృష్ణాపూర్ పోలీసు స్టేషన్‌కి, ఇక్కడి ప్రజలకు సేవలందించి ఎస్సైగా ప్రమోషన్ పొంది మందమర్రికి బదిలీపై వెళ్లడం సంతోషంగా ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ జంగం కళ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మన్న, మహంకాళి శ్రీనివాస్, కౌన్సిలర్లు పోలం సత్యం, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ బియాబానీ, యువ నాయకులు రామకృష్ణ, బింగి శివకిరణ్, కోక్కుల సతీష్, ఎర్రబెల్లి రాజేష్, కట్ల రమేష్, బాలు రాంసాయి, మహిళా నాయకులు జలిగం రాజేశ్వరి, పుష్ప పాల్గొన్నారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కుమరం భీం
జిల్లా వార్తలు
6
సోమవారం 12 ఆగస్టు 2024



వంజీరి గ్రామస్థులను పట్టించుకోని ఎమ్మెల్యే

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



అండర్‌బ్రిడ్జి వద్ద ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, ఆగస్టు 11: వంజీరి గ్రామస్తులను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన వంజీరి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అండర్‌బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వంజీరి గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న అండర్‌బ్రిడ్జి చిన్నపాటి వర్షానికే నీరుచేరి రాకపోకలు నిలిచిపోతున్నా ఎమ్మెల్యే స్పందించకపోవడం చాలా విచారకరమన్నారు. వర్షాకాలంలో గ్రామస్తులు రాకపోకలకు పడరాని పాట్లుపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు వెంటనే స్పందించి సమస్యని పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట నాయకులు లెండుగురే శ్యాంరావు, కొండ రాంప్రసాద్, ఆవుల రాజ్‌కుమార్, ఓదెలు, సలీం, రాజు, రావుజీ, బాబాజీ, మాలిసంఘం నాయకులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్సీ దండె విఠల్



సీఎంతో ఎమ్మెల్సీ దండె విఠల్

కాగజ్‌నగర్, ఆగస్టు 11: సీఎం విదేశీ పర్యటనల్లో భాగంగా అమెరికా నుంచి కొరియా వెళుతున్న సీఎంను అమెరికాలో ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ కలిశారు. ఈ సందర్భంగా విమానశ్రయానికి చేరుకొని పుష్పగుచ్ఛం అందజేసి వీడ్కోలు పలికారు.

అంతర్గత రోడ్డు ఇలా.. నడిచేదెలా?



నంబాల అంతర్గత రోడ్డుపై గుంత

రెబ్బెన, ఆగస్టు 11: రెబ్బెన మండలం నంబాలకు వెళ్లే అంతర్గతరోడ్డు పూర్తిగాబురదమయంగా మారింది. కనీసం కాలినడక వెళ్లలేని పరిస్థితి ఉంది. అధికారులు స్పందించి మొరంపోసి గుంతను పూడ్చాలని కోరుతున్నారు.



కాలనీలోపేరుకుపోయిన చెత్త

కంపుకొడుతున్న కాగజ్‌నగర్

- పక్షం రోజులుగా కాలనీల్లో పేరుకుపోయిన చెత్త
- సమ్మెబాటలో కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు
- ఎత్తని చెత్తకుప్పలు, పొంచి ఉన్న ప్రమాదం

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 11: రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం, పచ్చదనం పేరిట కాలనీల్లో పరిశుభ్రత పాటించాలని విస్తృతప్రచారం చేసింది. కానీ కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో పారిశుధ్యం పడకేసింది. పదిహేనురోజులుగా కాలనీల్లో చెత్తను ఎత్తేందుకు కాంట్రాక్టు కార్మికులు రావటం లేదు. దీనితో కాలనీలన్నీ కంపుకొడుతున్నాయి. డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పదిహేను రోజులుగా పారిశుధ్య కార్మికులు సమ్మెబాట పట్టారు. దీంతో కాలనీల్లో చెత్త తీసుకెళ్లేవారు లేక రోడ్లపైకి వస్తోంది. వాటిల్లో పందులు, పశువులు తిరుగుతున్నాయి. కాలనీల్లో దుర్గంధ వెదజల్లుతుండడంతో భరించలేని పరిస్థితి నెలకొంది. ఐదు నెలలుగా వేతనాలు చెల్లించక పోవటం, మూడేళ్లుగా పీఎఫ్, ఇఎస్ఐ డబ్బులు కార్పోరేషన్‌కు చెల్లించక పోవటంతో తమ భవిష్యతు అగమ్యగోచరంగా మారిందని తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిస్తేనే తాము విధుల్లో చేరుతామని పారిశుధ్య కార్మికుల పేర్కొంటున్నారు. కాలనీలుకంపు కొడుతున్నా అధికారులు ఎందుకు పర్యటించటం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు ఒక్కసారి కాలనీల్లో పర్యటిస్తే ఇక్కడి పరిస్థితి తెలుస్తుందని కాలనీల్లోని మహిళలు పేర్కొంటున్నారు. 145 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులతో 30వార్డుల్లో నిత్యం పారిశుధ్య పనులు చేయించేవారు. ప్రస్తుతం 11మంది పర్మినెంటు కార్మికులతో చేయి స్తున్న పనులు ఏమూలకూ సరిపోవడం లేదు. వారంతా కేవలం ప్రధానరోడ్లపై చెత్తను ఎత్తివేసి తూతూ మంత్రంగా పనులు కానిచ్చేస్తున్నారని కాలనీవాసులు పేర్కొంటున్నారు. వర్షాకాలం కాబట్టి దోమలు, ఈగలు వ్యాపించి ఎక్కడ వ్యాధులు వస్తాయోనని పలు కాలనీల వాసులు కూడా ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కాలనీలో పేరుకుపోయిన చెత్తా, చెదారం తొలగించేలా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండు చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో చెత్తచెదారం తడిసిపోయి కంపు వాసన వస్తోంద పేర్కొంటున్నారు. కాంట్రాక్టు కార్మికులు సమస్యలను పరిష్కరించి వెంటనే కాలనీల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని కోరుతున్నారు. సమస్యను పరిష్కరించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రితో పాటు, ఉన్నతాధికారులకు వివరించినట్లు, త్వరలోనే ఉన్నతాధికారులు సందర్శించి చర్యలు తీసుకునే అవకాశాలున్నాయని మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు.

ఉన్న సిబ్బందితో పనులు చేయిస్తున్నాం..
-అంజయ్య, కమిషనర్, కాగజ్‌నగర్



మున్సిపాల్టీలో కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహించటం లేదు. ఉన్న సిబ్బందితో పారిశుధ్య పనులు చేయిస్తున్నాం. పెండింగ్ బకాయిల విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయాం. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.

బాధ్యతలు స్వీకరించిన రూరల్ ఎస్సై



రూరల్ ఎస్సై మహేందర్

కాగజ్‌నగర్, ఆగస్టు 11: కాగజ్‌నగర్‌రూరల్ ఎస్సైగా మహేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై సోనియాను జిల్లా డీసీఆర్ విభాగానికి అటాచ్‌చేశారు. ఎస్సైమహేందర్ గతంలో కాగజ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించేవారు.

'రూ.26వేల వేతనం ఇవ్వాలి'

సిర్పూర్(టి), ఆగస్టు 11: మధ్యాహ్నభోజన కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఏఐటీయూసీకార్యదర్శి ఉపేందర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మధ్యాహ్నభోజన కార్మికులకు సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, వంటషెడ్లు, వంటపాత్రలు తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా తదితరాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో దివాకర్, చిరంజీవి, కాంతమ్మ, బుజ్జమ్మ, రమాదేవి, విజయ, శ్రీదేవి, యశోద, సురేఖ, పోషక్క, కావేరి, ఆశమ్మ, లక్ష్మి, కమల, గంగమ్మ, జ్యోతి, తార, తదితరులు పాల్గొన్నారు.

కౌటాల ఆసుపత్రిని తనిఖీ చేసిన రాష్ట్ర హెల్త్ డైరెక్టర్

- మంచి భవనం ఉన్నా వైద్యసేవలు అందకపోతే ఎలా?
- వైద్యసేవలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు
- రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్



కౌటాల ఆసుపత్రి సిబ్బందితో రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్

కౌటాల, ఆగస్టు 11: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం అర్ధరాత్రి 12 గంటల తరువాత రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్ డీఎంహెచ్‌వో తుకారాంభట్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. కౌటాల ఆసుపత్రి గతంలో బెస్ట్ పీహెచ్‌సీగా అవార్డు పొందగా ప్రస్తుతం వైద్యసేవలు అందడం లేదన్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహా సీరియస్‌గా తీసుకున్నారన్నారు. ఇందుకు తగిన కారణాలు తెలుసుకొని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వగా హెల్త్ డైరెక్టర్ రవీంద్రాయక్ ఫీల్డ్ విజిట్ చేశారు. పీహెచ్‌సీకి వచ్చి రాగానే డెలవరీ రూం, పెషంట్లు చికిత్స పొందే వార్డు, మందుల గది, డాక్టర్‌రూం అన్నీ కలియ తిరిగారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ ప్రాంతంలో మంచి సౌకర్యాలు కల్పించేందుకు బిల్డింగ్ ఉన్నా సేవలు అందకపోతే ఎలాగని, నాలుగు నెలలుగా ఒక్క సాధారణ డెలవరీ కాకపోవడానికి ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మెరుగైన వైద్యసేవలు అందడం సిబ్బంది చేతుల్లోనే ఉందన్నారు. పీహెచ్‌సీలో ఒక స్టాఫ్ నర్సు రిలీవ్ అయిపోతే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలు వైద్య వృత్తిలో సేవకు స్వర్గం లాంటి ప్రదేశమని, కనీస సౌకర్యాలులేకున్నా ప్రజలు చాలా ఓపికతో ఉంటారన్నారు. రాష్ట్రంలో వైద్య సేవలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో, జిల్లాల్లో సేవలు మెరుగు పడాల్సిం దేనని స్పష్టం చేశారు. ఆసుపత్రులకు వచ్చే వారితో మర్యాదగా మెలిగి గౌరవంగా ఆత్మీయంగా ఉండాలన్నారు. ఆసుపత్రి పరిస్థితులపై సమాచారం తెలిస్తే ఇంతదూరం వచ్చేవాన్ని కాదన్నారు. ఈ పరిస్థితికి కారణం ఏమిటో ఆలోచన చేయాలని సిబ్బందికి హితవు పలికారు. మూడువందల యాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న తనను మరోసారి ఇక్కడికి వచ్చే పరిస్థితులు రానివ్వ కుండా వైద్య సేవలు మెరుగుపర్చాలని ఆదేశించారు. కొవిడ్‌లాంటి విపత్కర పరిస్థితుల్లో అత్యవసరసేవలు చేసి నిరూపించిన వైద్య సిబ్బంది గట్టిగా అనుకుంటే ఏదైనా సాధ్యమేనన్నారు. జిల్లాలో 20పీహెచ్‌సీలు ఉండగా ఇందులో కేవలం ఎనిమిది మంది డాక్టర్లే పనిచేస్తున్నారని, ఈ పరిస్థితి మార్చేలా ఖచ్చితంగా చూస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటైన మెడికల్ కాలేజీ నుంచి స్టాఫ్ కోసం డీసీహెచ్‌కి లెటర్ పెట్టాలని డీఎంహెచ్‌వోకు సూచిం చారు. వార్నింగ్ ఇవ్వడం, యాక్షన్ తీసుకోవడం తమ ఉద్దేశం కాదన్నారు. మంత్రి చెప్పినట్లుగా పని కావాలన్నారు. పేదలకు సేవలు అందాలి అదే నినా దంతో ముందుకు వెళ్తున్నామని ఇంతకన్నా ఎక్కువ చెప్పేదేమీ లేదన్నారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ అంటూ తన పరిధి కాదంటూ కుంటి సాకులతో పేదలకు వైద్యసేవలు అందడంలో నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైద్యఆరోగ్య శాఖలోని ప్రతిఒక్కరూ పేదప్రజలకు సేవ చేసేందుకే ఉన్నామని గుర్తుంకోవాలన్నారు. ఆసిఫాబాద్ మండలం బండ గూడకి చెందిన ఆత్రం దర్శుబాయి వాగు దాటే సమయంలో ఆలస్యం అయి పురిటిలోనే శిశువు మృతిచెందిన ఘటన చాలా బాధాకరమన్నారు. ఇటువంటి పరిస్థితి మరోసారి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసేందుకు తన వంతుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

'గద్దర్' ఆశయాలను కొనసాగిద్దాం

● గద్దర్ సంస్మరణ సభలో వక్తలు ● హాజరైన ఓయూ ప్రొఫెసర్ ఖాసిం, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నివాళులర్పిస్తున్న నాయకులు

కాగజ్‌నగర్, ఆగస్టు 11: ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను కొనసాగిద్దామని వక్తలు పేర్కొన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాలులో ఆదివారం గద్దర్ సంస్మరణ సభ జరిగింది. ఈసందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం మాట్లాడుతూ గద్దర్ పీడిత వర్గాల న్యాయం కోసం పోరాడాడన్నారు. సామాన్యులకు అర్థమయ్యే బాణిలో గీతాలపన చేసి అందరి మనసులు చూరగొన్నాడన్నారు. బంధుత్వంతో సంబంధం లేకుండా రెండు తెలుగురాష్ట్రాల్లో గద్దర్ సంస్మరణ సభలు జరుగుతున్నాయంటే ఎంతటి ఆయన ప్రాధాన్యత ఏంటో ఇట్టే ఊహించుకోవచ్చన్నారు. తన గళం, ఆట, పాటతో అందరికి చేరువైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోరాటం అనిర్వచనీయమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అంతా కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గద్దర్ ప్రజల మనిషి అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ఎనలేని పోరాటం చేసిన మహోనీయుడన్నారు. తెలంగాణ ధూం ధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ గద్దర్ ఎన్నడూ హంగులు, ఆర్భాటాలకు పోలేదన్నారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు సుందిళ్ల రాజన్న, కన్వీనర్ అల్లిరాజయ్య, కోశాధికారి జయదేవ అబ్రహం, నాయకులు సిడాం గణపతి, కొంగ సత్యనారాయణ, శాంతికుమారి, పెద్దపల్లి కిషన్‌రావు, రాజ్‌కమలాకర్‌రెడ్డి, యుఎస్‌చారి, ఎట్కూరి శ్రీనివాస్, అబ్దుల్ అమర్, ఈర్ల విశ్వేశ్వర్ రావు, మోయిన్, లెండుగురే శ్యాంరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు ఆడిన ఆట, పాట కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హాజరైన అభిమానులు, నాయకులు

సబ్ సెంటర్‌లో బోరుమోటారు చోరీ

కౌటాల, ఆగస్టు 11: మండలకేంద్రంలో గల పాతఆసుపత్రి వద్ద నూతనంగా నిర్మించిన సబ్‌సెంటర్‌లో బోరుమోటారు చోరీకి గురైంది. గత సంవత్సరం వైద్య సేవల సౌకర్యార్థం నూతనంగా సబ్‌సెంటర్ నిర్మిం చగా బోరుమోటారు బిగించారు. బోరుమోటారు చోరీకి గురికావడంతో ఆ మోటారును దొంగలు పైన పైపులైన్ కోసి వేసి మోటారును దొంగలించారు. ఈ మోటారు విలువ రూ.35వేలు ఉంటుంది. ఇటీవల వ్యవసాయబావుల వద్ద కూడా బోరు మోటార్లు దొంగతనానికి గురవుతుండడంతో ఆందోళనకర విషయం.

జిల్లాలో మోస్తరు వర్షం



చింతలమానేపల్లిలో ఉధృతంగా ప్రవహిస్తున్న దిందా వాగు

ఆసిఫాబాద్, ఆగస్టు 11: జిల్లాలో ఆదివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఆసిఫాబాద్, చింతలమానేపల్లి, సిర్పూర్ (టి), కెరమెరి, మండలాల్లో ఓ మోస్తరు నుంచి తేలిక పాటి వర్షం కురిసింది.

చింతలమానేపల్లి: మండల వ్యాప్తంగా ఆదివారం మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. దిందావాగు ఒక్కసారిగా ఉధృతంగా ప్రవహించడంతో ఉదయం వివిధ పనుల కోసం వాగు దాటి వచ్చిన ప్రజలు ఊరులోకి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. కౌటాల సీఐ రమేష్, చింతలమానేపల్లి ఎస్సై నరేష్ వాగు వద్దకు చేరుకొని నీటి ఉధృతిని పరిశీలించారు. గ్రామస్థులకు సూచనలు చేశారు. నీటి ప్రవాహం గుండా ఎవరూ కూడా వెళ్లవద్దని సూచించారు. పత్తి చేనుల్లో పనులు చేసుకుంటున్న రైతుల పనులు వర్షంతో నిలిచిపోయాయి.

సిర్పూర్(టి): మండలంలో ఆదివారం భారీవర్షం కురిసింది. ఉదయం 11గంటల వరకు ఎండగా ఉండగా ఒక్కసారి ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై వరదనీరు చేరి బురదమయంగా మారాయి.



చింతలమానేపల్లిలో దిందా వాగు వద్ద వేచి చూస్తున్న గ్రామస్తులు



13న జనక్‌ప్రసాద్‌కు ఆత్మీయ సన్మానం

మందమర్రిటౌన్, ఆగస్టు 11: ఈనెల 13న ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల మండలి ఛైర్మన్ జనక్‌ప్రసాద్‌కు ఆత్మీయ సన్మానం నిర్వహిస్తామని ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరవుతారన్నారు. అలాగే జనక్‌ప్రసాద్ 72వ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సన్మానానికి నాయకులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

బాధ్యతలు స్వీకరించిన జీఎం, ఎస్‌వోటు జీఎం

రెబ్బెన, ఆగస్టు 11: బెల్లంపల్లి ఏరియా జీఎంగా ఎం శ్రీనివాస్, ఎస్‌వోటు జీఎంగా రాజమల్లు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన జీఎం రవిప్రసాద్ ఇక్కడినుంచి బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. నూతనంగా చేరిన జీఎం, ఎస్‌వోటు జీఎంను ఈ సందర్భంగా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీజీఎం నరేందర్, గోలేటి ఓసీ పీవో ఉమాకాంత్, ఏరియా ఇంజనీర్ భీంరావు తదితరులు పాల్గొన్నారు.

'లాభాల వాటా వెంటనే చెల్లించాలి'

మందమర్రిటౌన్, ఆగస్టు 11: ఆర్థిక సంవత్సరం(2023-24)కి సంబంధించి సంస్థకు సాధించి పెట్టిన లాభాల వాటాను యాజమాన్యం వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఆదివారం స్థానికంగా మాట్లాడారు. 35శాతం లాభాల వాటాను కార్మికులకు వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం మైనింగ్ స్టాఫ్‌తో సమావేశంనిర్వహించారు. సమావేశంలో నాయకులు చిప్పనర్సయ్య, సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమనాథుని సుదర్శన్, విక్రమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా హోల్డర్లకు అవకాశం ఇవ్వాలి: హెచ్ఎంఎస్

శ్రీరాంపూర్, ఆగస్టు 11: సర్ఫేస్ డిపార్ట్‌మెంట్లలో డిప్లొమో హోల్డర్లకు అవకాశం ఇవ్వాలని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, కార్యదర్శి వి అనిల్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఓసీపీ, ఇతర విభాగాల్లో ఖాళీగా ఉన్న ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసేందుకు సింగరేణి యాజమాన్యం శనివారం సర్క్యులర్ విడుదల చేసిందన్నారు. ఈ ఉత్తర్వు ప్రకారం ఎలక్ట్రికల్ డిప్లొమో చేయని వారికి మాత్రమే అని పేర్కొన్నారని, దీనివల్ల అండర్‌గ్రౌండ్‌లో పనిచేస్తూ ఎలక్ట్రికల్ డిప్లొమా కలిగి ఉన్న వారికి నష్టం జరుగుతుందన్నారు.

ఈ సర్క్యులర్‌తో అనుభవం, డిప్లొమా ఉన్న అర్హులు నిరాశ చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే విభాగంలో ఒకేవిధమైన పనులుచేస్తున్న వారిని రెండుగా విభజించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వెంటనే యాజమాన్యం స్పందించి అందరికీ సమానం అవకాశం కల్పించాలని, సర్క్యులర్‌ను రద్దు చేసి మరోటి ఇవ్వాలని వారు కోరారు.

రిటైర్డ్ కార్మికుడికి నల్లవజ్రం అవార్డు

శ్రీరాంపూర్, ఆగస్టు 11 : శ్రీరాంపూర్‌కు చెందిన సీనియర్ కళాకారుడు, రిటైర్డ్‌కార్మికుడు గజెల్లి రాజలింగును నల్లవజ్రం అవార్డు వరించింది. హైదరాబాద్‌కు చెందిన తారఅకాడమీ వారు గోదావరిఖనిలో శని, ఆదివారాల్లో నిర్వహించిన జాతీయ కళోత్సవాల్లో నిర్వాహకుడు సంకె రాజేశ్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించి, అవార్డు అందించారు. పిట్టలదొరగా అందరినీ అలరించే రాజలింగు ఎంపికపై శ్రీరాంపూర్‌కు చెందిన సింగరేణి కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'కార్మికుల హక్కుల సాధనే లక్ష్యం'

మందమర్రిటౌన్, ఆగస్టు 11:కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా తమయూనియన్ పనిచేస్తుందని ఐఎన్‌టీయూసీ కేంద్రకమిటీసీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, జిల్లాఅధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ తెలిపారు. ఆదివారం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సింగరేణిలో గెలిచిన ఏఐటీయూసీ కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. సమావేశంలో నాయకులు పుల్లూరి లక్ష్మణ్, మండ భాస్కర్, వెంకటస్వామి, శనిగారపు రాములు, వేణు, బాపు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు నిర్వహించినా పరిష్కారం కానీ సమస్యలు

రామకృష్ణాపూర్, ఆగస్టు 11: సింగరేణిలో ఎన్నికలు నిర్వహించినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో సింగరేణికాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, అల్లి రాజేందర్ మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించినా పలు దీర్ఘకాలిక కార్మిక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్‌ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, సీనియర్ నాయకులు ఆల్వాల సంజీవ్, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

40శాతం లాభాల వాటా అందించండి

శ్రీరాంపూర్, ఆగస్టు 11: సింగరేణి కార్మికులకు వార్షిక లాభాల నుంచి 40శాతం చెల్లించాలని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గనికార్మిక సంఘం(టీజీఎల్‌బీకేఎస్-ఐఎఫ్‌టీయూ) ప్రతినిధులు కోరారు. ఈ మేరకు వారు సీఎండీ ఎన్ బలరాంను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ లాభాలపై వెంటనే ప్రకటన చేసి కంపెనీలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు సైతం లాభాల్లో వాటా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఐ.కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ నరేష్‌పాల్గొన్నారు.

మందమర్రి జీఎంగా దేవేందర్

మందమర్రిటౌన్, ఆగస్టు 11: మందమర్రి ఏరియా నూతన జీఎంగా దేవేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జీఎంకు అధికారులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.